# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 3, ఏప్రిల్ 2023 | 8 పేజీలు


## సర్ధార్ పాపన్న గౌడ్ పోరాట పటిమ చిరస్మరణీయం



2 లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 43



## బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు మావోయిస్టుల హెచ్చరిక





- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మహిళలను వేధిస్తున్నాడు
- అధికార బలంతో అరిజాన్ పాలసంస్థకు సహకరించిన రైతులను మోసం చేశాడు

బెల్లంపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను హెచ్చరించిన భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కార్యదర్శి కె.ప్రభాత్ పేరుతో ఆదివారం ఒక లేఖ బయటకు రావడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. మావోయిస్టు పేరుతో ఎమ్మెల్యేకు బెదిరింపు లేఖ బయటకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. బెల్లంపల్లి నియోజకవర్గంలో చిన్నయ్యకు వ్యతిరేకంగా స్వంత పార్టీలోనే ఒక వర్గం ఉండి ఇబ్బందులు సృష్టిస్తుందనే ఆరోపణల నేపథ్యంలో"నూతిలో పడ్డోనిపై నూరు రాళ్లు" అన్న సామెతలా తనను రాజకీయంగా బలహీన పరచడం కోసం మావోయిస్టుల పేరున లేఖ బయటకు వదిలారనే చర్చ కూడా జరిగింది.

2 లో..

## హలీం.. రుచికి సలాం





... పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో విక్రయాలు

... రంజాన్ రుచుల సందడి

... తినేందుకు ఆసక్తి చూపుతున్న జనం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త: హలీం... రంజాన్ మాసంలో లభించే అరుదైన వంటకం. ముస్లీంల సంప్రదాయ వంటకంగా పేరొందినా.. కాలక్రమంలో అన్ని మతాల వారు ఇష్టంగా తినడంతో ప్రాచుర్యం పొందింది. కుల మతాకలు అతీతకంగాప్రజలందరూ ఇష్టపడే హలీంకు ఒకప్పుడు హైదరాబాద్ కేంద్రంగానే ఉండేది. మారుతున్న కాలానికి అనుగూణంగా కుమ్రం భీం ఆసిఫాబాద్‌లోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ పట్టణ కేంద్రాల్లో హైదరాబాద్ రుచిని మరిపించేలా హలీం కేంద్రాలు వెలుస్తున్నాయి

2 లో..

## సర్దార్ పాపన్న పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

2 లో..



- రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవ్వాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాట పటిమను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు.

## నిర్మల్ జిల్లాలో అధికార పార్టీకి షాక్



2 లో..

- స్వంత పార్టీలోనే అసమ్మతి స్వరం
- మంత్రిపై టిఆర్ఎస్ నేత ఆగ్రహం
- జెండా మోసిన కార్యకర్తలను పక్కన పెడుతున్నారు..
- ఆత్మీయ సమ్మేళనాల్లో ఆత్మీయత కరువు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ఉమ్మడి ఆదిలాబాద్ బారాస మాజీ అధ్యక్షుడు కె.శ్రీహరిరావు అధికార పార్టీపై ధిక్కారస్వరం ప్రకటించారు. కేసిఆర్ ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోకుండా పార్టీ జెండాలు మోసిన ఉద్యమ కారులను పక్కన పెట్టి నియోజవర్గంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ శ్రీ హరి రావు ఆదివారం ఒక ప్రెస్ నోట్ విడుదల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు మావోయిస్టుల హెచ్చరిక

**-ఎమ్మెల్యేనే రైతులకు డబ్బులు ఇవ్వాలి లేకపోతే ప్రజా కోర్టులో శిక్ష తప్పదు**
**-భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కార్యదర్శి కె.ప్రభాత్ పేరున లేఖ విడుదల**
**-గతంలోనూ ముగ్గురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పేరున లేఖ**
**-తాజా పరిణామాలతో అల్లరైన పోలీసులు**
**-ప్రత్యర్థుల పన్నాగమా..?రాజకీయ కుట్ర దాగి ఉందా లేఖ పై అనేక అనుమానాలు...**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజీ తరువాయి :** ఆరిజాన్ అనే పాల సంస్థకు ఆయనకు మధ్య జరిగిన ఒప్పందం బెడిసికొట్టి, ఆ సంస్థ సభ్యులు నుంచి ఆయన తీవ్ర లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న తరుణంలో రాజకీయ ప్రత్యార్థులు ముప్పేట దాడి చేస్తూ ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టు పేరుతో ఎమ్మెల్యేకు బెదిరింపు లేఖ బయటకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. బెల్లంపల్లి నియోజకవర్గంలో చిన్నయ్యకు వ్యతిరేకంగా స్వంత పార్టీలోనే ఒక వర్గం ఉండి ఇబ్బందులు సృష్టిస్తుందనే ఆరోపణల నేపథ్యంలో"నూతిలో పడ్డోనిపై నూరు రాళ్లు" అన్న సామెతలా తనను రాజకీయంగా బలహీన పరచడం కోసం మావోయిస్టుల పేరున లేఖ



బయటకు వదిలారనే చర్చ కూడా జరిగింది. ఇదిలా ఉండగా మావోయిస్టుల ఉనికి జిల్లాలో కనుమరుగై పోయిన నేపథ్యంలో హెచ్చరికతో కూడిన లేఖ బయటకు రావడంతో పోలీసులు అలెర్ట్ అయ్యారు. వాస్తవాలను చేదిరించే పనిలో ఉన్నట్లు సమాచారం.

**--లేఖలో ఏముంది...**

బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను హెచ్చరించిస్తూ రెండు పేజీల లేఖను రాశారు. ఆయన ఎంపీపీ నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన విధానాన్ని ప్రస్తావిస్తూ అనేక అవినీతి ఆరోపణలు చేశారు. రౌడీమూకలను చేరదీసి రాజకీయ అవినీతికి పాల్పడినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల కబ్జా, రౌడీ మూకలను చేరదీసి ప్రత్యర్థులపై దాడులు, ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. తాజాగా ఆరిజాన్ పాల సంస్థతో ఎమ్మెల్యే అనైతిక ఒప్పందం చేసుకుని రైతులను ఆర్థికంగా దోచుకున్నట్లు పేర్కొన్నారు. రైతులు నష్టపోవడానికి బాధ్యత వహించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరిజాన్ పాల సంస్థలోని మహిళలను లైంగిక వేధింపులకు పాల్పడినందున బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాకోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. ఐతే మావోయిస్టులు ఇంత సుదీర్ఘమైన లేఖలు రాయడం చాలా అరుదు, ఈ లేఖ విడుదల చేసిన తీరును రాసిన విధానంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయనున్నట్లు ఒక పోలీసు అధికారి తెలిపారు. గతంలోని మావోయిస్టులు లేఖలు, తాజా లేఖను పరిశీలించి త్వరలో ఈ లేఖకు సంబంధించిన సమాచారం బయటకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు.

**--గతంలో ముగ్గురు ఎమ్మెల్యేలపై మావోల హెచ్చరికలు....**

గతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌లు అవినీతికి పాల్పడుతున్నారని ఇంతకు ముందే వీరికి మావోలు హెచ్చరికతో కూడా లేఖలు రాసిన విషయం విధితమే.

# నిర్మల్ జిల్లాలో అధికార పార్టీకి తొలి షాక్

**మొదటిపేజీ తరువాయి :**పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు పర్యాయాలు కాబినెట్లో మంత్రిగా కొనసాగుతున్న ఇంద్రకరణ్ రెడ్డి ఉద్యమ కాలంలో అక్రమంగా పెట్టిన కేసులతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అయి అనేక కష్టాలు పడుతున్న నాయకులు, కార్యకర్తలను, ఉద్యమకారులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. దశాబ్ద కాలంగా కష్టాలుసుఖాలు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వకుండా ఎన్నికలు దగ్గర పడగానే ఆత్మీయ సమ్మేళనాల పేరుతో కార్యకర్తలను, నాయకు లందరిని పిలవడంపై ఆయన నిరసన వ్యక్తం చేశారు. ప్రతి పార్టీకి కార్యకర్తలు, నాయకులు, మూలస్తంభాలవంటి వారని ఎన్నికలప్పుడు మాత్రమే కార్యకర్తలను వాడుకోని ఆ తరువాత అవసరం తీరిపోయినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. 2018 ఎన్నికల్లో తన పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నిర్మల్ నియోజకవర్గంలో అధికార పార్టీ 3వ స్థానానికి పడిపోవడానికి ఎవరు కారణమని ప్రశ్నించారు.

**----జెండా మోసిన కార్యకర్తలను పక్కన పెట్టిన మంత్రి...**

ఉద్యమ సమయంలో క్షేత్రస్థాయిలో కొట్లాడిన అసలైన నాయకులను, కార్యకర్తలను ఉద్యమకారులను ప్రభుత్వ నామినెటెడ్ పదవుల్లో, క్షేత్రస్థాయిలో ఇచ్చే పార్టీ పదవుల్లో అవకాశం ఇవ్వకుండా మంత్రి వర్గీయులకు మాత్రమే ఇచ్చారని ఇది కేసిఆర్ ఆదే శాలకు విరుద్ధంగా జరి గిందని ఆయన ఆరో పించారు. నాయకులను కార్యకర్తలను పట్టించుకోకపోతే ఇంద్రకరణ్ రెడ్డి మంత్రి పదవిలో ఉండి ఎం లాభం అని ప్రశ్నించారు. ఎన్నికల సమయం దగ్గరకు రాగానే కార్యకర్తల మీద ప్రేమానురాగాలు వొలకబోస్తూ గత వలస పాలకుల తీరును మరిపిస్తున్నారని అన్నారు. కేసిఆర్ పిలుపుతో గడపగడపకు వెళ్లి పని చేసిన కార్యకర్తల శ్రమతో గెలిచామన్న సంగతిని మరిచిపోవద్దని, ఎన్నికల ఏరు దాటగానే అవసరం తీరిపోయింది కదాని కార్యకర్తనే తెప్పను మర్చిపోవడం భావ్యం కాదని, దాని ప్రభావం తదుపరి వచ్చే ఎన్నికల మీద పడదా.. అని నిలదీస్తునే మరో పక్క హితోపదేశం చేశారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేస్తున్న ఆత్మీయ సమ్మేళనాలకు అసలు అర్థమే లేదని, నిర్మల్ నియోజకవర్గం ప్రజలు చైతన్యవంతులని, ఈ నేల ఎందరినో చూసిందని, ఆత్మాభిమానాన్ని పునికి పుచ్చుకున్న నేల అని నిలువెల్లన పౌరుషం నిండిన నిర్మల్ బిడ్డలను మరువద్దని, చరిత్ర ఎందరినో మోసింది, ఎన్నింటిని చూసింది, వారి జాతకాలను తిరగ రాసిందని భవిష్యత్తులో కూడా అదే జరగి తిరుతుందని, చరిత్ర ఎవరిని వదిలిపెట్టదని దానికి ఎవరు అతీథులు కారని కార్యకర్తలే మన బలం అంటూ శ్రీ హరి రావు ఆ



లేఖలో పేర్కొన్నారు.

**---అధికార పార్టీలో శ్రీ హరిరావు కలకలం....**

నిర్మల్ నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి వాటిని శ్రీహరిరావు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా పని చేశారు. పార్టీ బలోపేతం కోసం ఎంతగానో శ్రమించి కేసిఆర్ దృష్టిని ఆకర్షించారు. కేటిఆర్‌కు అత్యంత సన్నిహితుడుగా ముద్ర వద్ద నేతగా వారి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారన్న విషయం విధితమే అలాంటి నేత ఇప్పుడు తీసుకున్న నిర్ణయం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. త్వరలోనే శ్రీ హరిరావు భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని వెల్లడించారు.

## నేటి నుండి
# పది పరీక్షలు
## ... ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఏప్రిల్ 3వ తేదిన ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలు 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ఏసే దిశగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 39 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో 7151 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎండ తీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, ప్రతీ పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు త్రాగునీటి వసతి, విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి బస్సులు, ఇతర వాహనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని, పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖ అధికారులతో తగు చర్యలు తీసుకుంటామని పరీక్ష పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్లలో భద్రపర్చడం జరిగిందని డీఈఓ అశోక్ తెలిపారు. పోస్టల్ శాఖ సహకారంతో జవాబు పత్రాల తరలింపుకు చర్యలు, పరీక్ష కంద్రాల వద్ద పో లీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# హలీం...రుచికి సలాం

**మొదటిపేజీ తరువాయి :** హలీం తయారు చేసే విధానం... గోదుమ రవ్వ, నెయ్యి మటన్ (బోన్‌లెస్),పుట్నాల పప్పు(తినే శెనగపప్పు), గరం మసాలా, ఉల్లిపాయలు,కొత్తిమీర,పుదీనాతో తయారు చేస్తారు. లేత పొట్టేలు మాసం అయితే రుచి బాగా ఉంటుంది. మాంసాన్ని పెద్ద మందపాటి పాత్రలో 5 గంటల పాటు ఉడికిస్తారు. గోదుమ రవ్వ,పుట్నాల పొడి,గరం మసాలా వేసి బాగా కలిపి మరో 4 గంటల పాటు సన్నటి సెగపై (అడుగు అంటుకుండా) ఉడికిస్తారు. బాగా మెత్తగా ఉడికిన తర్వాత ఈ మిశ్రమానికి నెయ్యి కలిపి మెత్తగా కలిసిపోయే వరకు పొడవైన కర్రతో రుబ్బుతారు.

**షేక్ అలీ హోటల్‌లో హైదరాబాద్‌ను మరిపించేలా హలీం...**

కాగజ్‌నగర్ పట్టణంలో మొత్తం సుమారు 12 హలీం, హరీస్ సెండర్లు ఉన్నాయి. ఇందులో షేక్ అలీ హోటల్‌లో హైదరాబాద్‌ను మరిపించేలా హలీం తయారు చేసి విక్రయిస్తున్నారు. హలీం, హరీష్ తయారు చేసి సుమారు ఒక క్వింటాళ్ వరకు విక్రయిస్తున్న హోటల్ యజమాని తెలిపారు. హైదరాబాద్ నుండి వ్యక్తులు వచ్చి హలీం,హరీస్ తయారు చేస్తుండడంతో అధిక సంఖ్యలో ప్రజలు తినేందుకు ఆసక్తి చూపుతున్నట్లు వారు తెలిపారు.

**15 ఏళ్లుగా అమ్ముతాం: షేక్‌అలీ, హోటల్ యజమాని**



గత 15 సంవత్సరాలుగా మా హోటల్‌లో హలీం,హరీస్ వంటకాలను కాగజ్‌నగర్, ఆయా ప్రాంతాల వాసులకు రుచిచూపిస్తున్నాం. హలీం తయారి కోసం ప్రత్యేకంగా హైదరాబాద్ నుండి తయారీదారులను ప్రతీ సంవత్సరం తెప్పిస్తాం. ఆహార అలవాట్లకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ స్వచ్ఛమైన మసాలా దినుసులు ఉపయోగించి తయారు చేయడం వారి ప్రత్యేకత. ఇక్కడ హలీం,హరీస్ తింటే సలాం అనాల్సిందే.

## సర్దార్ పాపన్న గౌడ్ పోరాట
# పటిమ చిరస్మరణీయం
**-కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటిపేజీ తరువాయి :** బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 17వ శతబ్దాంలో ప్రస్తుత జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో జన్మించారని, అప్పటి తరుష్క, మొగలులా పాలనలో కుల,మతాలకు శిస్తులు వసూలు చేసే వారని తాటి చెట్లకు పన్నుతో పాటు అనేక విషయాలకు పన్ను విధించే వారని, బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న అణచివేత, దాడులను సహించలేక ఎదిరించి విరోచిత పోరాటం చేశారని తెలిపారు. నాటి రాచరిక పాలనకు వ్యతిరేకంగా గేరిల్లా సైన్యాన్ని తయారు చేసుకుని పోరాడారని, పాపన్న గౌడ్ చేస్తున్న పోరాటలకు యువత ఆకర్షితులై ఆయనకు తోడుగా పోరాడరని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ప్రభుత్వం అధికారింగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయులు చూపిన మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు ఆచరించారని తెలిపారు. అనంతరం గౌడ్ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, సంఘ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న పోరాటాన్ని
# ఆదర్శంగా తీసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి :** ఆదివారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి అల్లోల, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ప్రభుత్వం సర్వాయి పాపన్న 313వ వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ పాపన్న పోరాటం తీరును, రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. బహుజన రాజ్యం కొరకు గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహాసనాన్ని వశపర్చుకున్న బడుగు, బలహీనవర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తుచేశారు. ప్రతీ ఒక్కరు పాపన్నను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్వో లోకేష్, గౌడ్ సంఘం అధ్యక్షులు రామకృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ముధోల్, ప్రభాతవార్త :**



టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి జి. మైసాజీ అన్నారు. ముధోల్, బాసర మండలాల్లోని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ముధోల్ మండలంలోని 720 మంది విద్యార్థుల కొరకు నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రబీంద్ర ఉన్నత పాఠశాలతో పాటు అష్ట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా బాసర మండలంలోని 280 మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ నాగభూషనం విద్యాలయం పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.50 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల కొరకు తాగునీరు, ఎండవేడిమి నుంచి ఉపశమనం కలిగించడంలో భాగంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

## రాజ్యాంగ నిర్మాత జీవిత చరిత్ర నాటిక ప్రదర్శన

**ముధోల్, ప్రభాతవార్త :**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అబేద్కర్ జీవిత చరిత్ర నాటిక ఈనెల 4న ప్రదర్శించడం జరుగుతుందని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గడ్పాలే ప్రభాకర్, దళిత ఐక్యవేదిక నియోజకవర్గ అధ్యక్షులు గౌరశ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ముధోల్‌లో గల శాంతిశిల్ బుద్ధ విహార్ ఆవరణలో కరపత్రాలను విడుదల చేశారు. ఈనెల 4న భైంసా పట్టణంలోని పార్డి(బి) భైపాస్ రోడ్డు వద్ద అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటిక ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ కమిటి డివిజన్ అధ్యక్షులు సట్వాజి సాంగే, చాకెటి లస్మన్న, రాజన్న, దిగంబర్, సాయన్న, భారతీయ బౌద్ధ మహాసభ పదాధికారులు, ఉపాసక, ఉపాసికలు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఆలయం వద్ద బైక్ చోరీ

**ముధోల్, ప్రభాతవార్త :**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చిన ఓ భక్తుడి బైక్ ఆదివారం చోరీకి గురైంది. ఆలయంలో నో పార్కింగ్ స్థలంలో ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి దర్శనానికి వెళ్లి వచ్చే సరికి వాహనం కనిపించలేదని భక్తుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు బాసర పోలీసులకు ఫిర్యాదుచేశాడు.

## గిరిజన తండాల్లో రోడ్లకు మహర్ధశ

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**



గిరిజన తండాల్లో రోడ్లకు మహర్ధశ పట్టుకుందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శాస్త్రి నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ తండాలకు కొత్తగా బీటీ రోడ్లు నిర్మించడానికి ఇంతకుముందు సుమారు రూ.49 కోట్లు మంజూరు కాగా, తాజాగా రూ.23.2 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. దీంతో మామడ, సారంగాపూర్‌లలో రోడ్లు వేయనున్నారు.

## మురళీకృష్ణ ఆలయంలో ఘనంగా సత్సంగ కార్యక్రమం

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లోని భగవాన్ శ్రీ మురళీకృష్ణ ఆలయంలో ఆదివారం శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి పండుగలను పురస్కరించుకుని సత్సంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు భజనలు, అష్టకము, భగవద్గీత, విష్ణు సహస్రనామాలను ఆలపించారు. అనంతరం హారతి తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారం ఏర్పాటుచేశారు. ఇందులో పి.కిషన్, గంప శ్రీనివాస్, సత్యనారాయణ, విఠల్, పద్మనాభగౌడ్, రాజేంధర్‌లు ఉన్నారు.

## ఆష్టా గ్రామంలో వారసంత ప్రారంభం

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండల కేంద్రంలోని ఆష్టా గ్రామకమిటి ఆధ్వర్యంలో సర్పంచ్ సుకన్య రమేష్, ఎంపిటిసి సునీత పోశెట్టి ఆదివారం వారసంత ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న 10 గ్రామాల ప్రజలకు వారసంత అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రతీ ఆదివారం జరిగే వారసంతకు ప్రాంతంలోని ప్రజలు తరలివచ్చి తమకు కావాల్సిన నిత్యావసర సరుకులు, కూరగాయలు కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంధ్యారాణి సునీల్, మాజీ సర్పంచ్ రావుల పోశెట్టి, నాయకుడు రావుల శ్రీనివాస్, వీడీసీ సభ్యులు రాజు, ముత్యం, మోహన్‌రెడ్డి, మురళీ, అశోక్, శంకర్, గ్రామస్థులు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం, ప్రసాద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఈఓ

**ముధోల్, ప్రభాతవార్త :**



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో అన్నదానం, ప్రసాద తయారీ కేంద్రాన్ని ఆదివారం ఆలయ ఈవో విజయరామారాజు తనిఖీ చేశారు. గత రెండు రోజుల క్రితం లడ్డూ, పులిహార తూకం తగ్గిందని ఆరోపణల నేపథ్యంలో తనిఖీలు నిర్వహించారు. అన్నదాన కేంద్రంలో భోజన నాణ్యతను భక్తులను అడిగి తెలుసుకున్నారు. భోజనం, ప్రసాదం తయారీలో నాణ్యతతోపాటు పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తులకు సరిపడా స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. భోజనం, ప్రసాదం తయారీలో నాణ్యత లోపం కనిపిస్తే భక్తులు ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. ఆయన వెంట ఏఈవో సుదర్శన్‌గౌడ్, ఆలయ పిఆర్‌వో విలాస్ మహారాజ్, తదితరులు ఉన్నారు.

## మంత్రి అల్లోల ప్రత్యేక పూజలు

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**



నిర్మల్ పట్టణంలోని నంది గుండం దుర్గామాత, కాళికమాత ఆలయాలను మంత్రి ఇంద్రక రణ్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాసర, అడెల్లి మహా పోచమ్మ ఆలయంతోపాటు అనేక దేవాలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో దేవాదాయశాఖ మంత్రిగా ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నిర్మల్ వార్త

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**పెంబి, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వ పథకాలలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఉందని నిర్మల్ జిల్లా ఇంచార్జి పొన్నాల లక్ష్మి సంతోషిని అన్నారు. నూతనంగా ఆమె నిర్మల్ జిల్లా ఇంచార్జిగా నియమితులు అయిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జడ్పిటిసి భుక్య జానకీ ఆధ్వర్యంలో పెంబి మండలంలో పర్యటించి మహిళల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పలువురు మహిళలతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, సామ రాజేశ్వర్‌రఎడ్డి, మండల అధ్యక్షులు తులాల సదాశివ్, ప్రధాన కార్యదర్శి భుక్య రాజు, అంగ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆష్ట గ్రామంలో బలగం సినిమా ప్రదర్శన

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో బలగం సినిమాను చెరుకు రాజ్యం ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాల కలయిక గురించి, గ్రామీణ ప్రాంత ప్రజల అనుబంధాల గురించి చక్కగా వివరించిన సందేశాత్మక చిత్రం బలగం అని అన్నారు. అదేవిధంగా ఈ సినిమా ప్రదర్శనకు ఏర్పాట్లు చేస్తున్న ఏబీ ఫోటోగ్రఫీ యజమానికి అభినందనలు తెలియజేశారు.

## 4వ సంఘం శరణం గచ్ఛామి నృత్యరూపకం

**కుభీర్, ప్రభాతవార్త :**



కుభీర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 4న సంఘం శరణం గచ్ఛామి నృత్య రూపకాన్ని రాత్రి 7 గంటలకు భైంసాలోని పార్డి బైపాస్ రోడ్డు వద్ద నిర్వహిస్తున్నట్లు కుభీర్ అంబేద్కర్ సంఘం నాయకులు సందీప్ తెలిపారు. ఆదివారం రోజున కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలనఉ ఆయన జైభీమ్ యూత్ సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు కస్తూరి ప్రకాష్, కస్తూరి పోశెట్టి, దుగ్గె నామ్‌దేవ్, గౌతం సునీల్, భూషణ్, నాగరావు, అభిధనరాజ్ పోశెట్టి, రాహుల్, ధర్మ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి

**-సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికులు పాత్ర కీలకం**
**-ఎస్‌సికెఎస్, సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు**

నస్పూర్, ప్రభాతవార్త



ఖాళాగా ఉన్న క్వార్టర్లను సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా సుమారు 20వేల పైచిలుకు క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయని వాటిలో సింగరేణికి అసలు సంబందం లేని వ్యక్తులు దర్జాగా కబ్జా చేసి నివసిస్తున్నారు. సింగరేణి సంస్థలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన కార్మికులే విధులు నిర్వహిస్తున్నారని వారికి సరైన నివాసాలు లేక వేల రూపాయలు చెల్లిస్తు అద్దె ఇంట్లో నివాసిస్తున్నారన్నారు. చాలిచాలని జీతాలతో ఇంటి కిరాయిలు చెల్లిస్తు కాంట్రాక్టు కార్మికులు భారంగా తమ జీవితాలను వెల్లదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కాంట్రాక్టు కార్మికులను సింగరేణి యాజమాన్యం అధికారులు చులకనగా చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నో కోట్ల విలువైన సింగరేణి ఆస్తి, క్వార్టర్లు అన్యక్రాంతం అవుతున్నాయని వాటిని సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కేటాయిస్తే వారికి ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఆ దిశగా ఆలోచించి సింగరేణి లాభల్లో, మనుగడకు దోహదపడుతున్న కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దులం శ్రీనివాస్, రిజయన్ కార్యదర్శి నాయకులు విజయ్, క్రాంతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టంగా కాదు, ఇష్టంగా చదివి 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



పదవతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. ఆదివారం పట్టణంలోని మహాత్మజ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాల, సాంఘికా సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలతో పాటు కస్తూరాబా గాంధీ పాఠవాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఆయన కుల సలహాలు, సూచనలు అందజేస్తు చదివిన ప్రతి అంశాన్ని పరీక్షలో వచ్చిన ప్రతి ప్రశ్నలకు రాయలని తెలిపారు. ఉపాధ్యయులు సంవత్సరకాలంగా పాఠ్యాంశలు బోధించారని ఇప్పుడు పూర్తి బాధ్యత మీదేనని గుర్తు చేశారు. ప్రభుత్వం సైతం గురుకుల పాఠశాలలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి 10జిపిఎస్ సాధించి పాఠశాలలతో పాటు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి తెలుసుకొని సంతృప్తి చెందడంతో పాటు మరికొన్ని అంశాలపై వివరించారు. జాయింట్ కలెక్టర్ వెంట ప్రిన్సిపల్‌లు గౌతమ్ కుమార్ రెడ్డి, లలిత కుమారి, రజిత ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా క్రైస్తవ మట్టల పండుగ జరుపుకున్న క్రైస్తవులు

లక్షెట్టిపేట,ప్రభాతవార్త



యేసు కరుణ ఒక్కరిపై ఉండాలని చర్చి ఫాస్టర్ కరుణాకర్ అన్నారు. ఉపవాస దినాలలో భాగంగా చివరి ఆదివారం క్రైస్తవులంత మట్టల పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని చిన్నపెద్ద తేడా లేకుండా ఈత మట్టలు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. సిఎస్ఐ చర్చిలో ఫాస్టర్ కరుణాకర్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం శాంతి సందేశాన్ని అందేశారు. ప్రతి క్రైస్తవుడు సంవత్సరానికి ఒకసారి దేవుడిని నమ్ముకొని అతడి కోసం 40 రోజులు ఉపవాస దీక్షలు ఉన్నట్లుయితే వారి జన్మ సార్ధకం అవుతుందన్నారు. యేసయ్య కూడా వారిని దీవించడం జరుగుతుందన్నారు. క్రైస్తవులంత ఎంతో భక్తి శ్రద్దలతో ఉపావాస దీక్షలు చేపట్టడం ఆనందదాయకంగా ఉందన్నారు. భక్తులు ప్రత్యేక ప్రార్ధన అనంతరం యేసు గానాలు ఆలపించగా నృత్యాలు చేశారు. గుడ్‌ఫ్రైడే పండుగాను ఆనోందోత్సావాల మధ్య జరుపుకోవాలని ఫాస్టర్ దీవించారు.

## డిజేఎఫ్ ఉత్తమ జర్నలిస్టుగా పరికిపండ్ల భరత్

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



2022-23 డిజేఎఫ్ ఉత్తమ జర్నలిస్టుగా మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌కు చెందిన పరికిపండ్ల భరత్ మాజీ మంత్రి బిజెపి సీనియర్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందుకున్నారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని నాగోల్ అనంతుల ధర్మారెడ్డి గార్డెన్స్‌లో డెమోక్రటిక్ జర్నలిస్టు ఫడరేషన్ డిజేఎఫ్ ఆధ్వర్యంలో రెండో జర్నలిస్టుల జాతీయ మహాసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టులకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. అనంతరం డిజేఎఫ్ డైరీ ఆవిష్కరణ, జర్నలిస్టులకు ఇన్సురెన్స్ పత్రాలను, ఉత్తమ జర్నలిస్టు అవార్డులను డిజేఎఫ్ జాతీయ అధ్యక్షులు ఎం.కృష్ణా రెడ్డి, గౌరవ అధ్యక్షులు పి. విశ్వనాథ్, సంజీవ రెడ్డి ఎక్నాథ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి యాదిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, డి.వెంకటస్వామి, ఎం.రవీందర్, ఎల్.శరత్. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబెడ్కర్ జయంతి సందర్భంగా 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ, బాబుజగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాల కమిటి వైస్ చైర్మన్‌గా నియమించబడ్డ నేతకాని (మహార్) సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్‌ని సన్మానించిన జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈ నెల 14వ తేదీన భారత రాజ్యంగ నిర్మాత డా॥బాబా సాహెబ్ అంబెడ్కర్ జయంతి సందర్భంగా 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ, 5వ తేదిన జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాల కమిటి నియమించడం జరిగింది. ఉత్సవాల కమిటిల వైస్ చైర్మన్‌గా ఎన్నికైనా నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్‌ని శాలువాతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర నేతకాని మమార్ కులనికి ఇంత గొప్ప గౌరవం కల్పించిన లెంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు డా॥బోర్లకుంట వెంకటేష్‌నేత, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



స్టీరింగ్ కమిటి చైర్మన్ దుర్గం నర్సయ్య, అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాయకులు దుర్గం ప్రభాకర్‌ల సోదారి తిరుపతి, జుమ్మడి విశ్వనాథ్, మహిళ ఉపాధ్యక్షురాలు గోలేటి లక్ష్మి, రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి దుర్గం సంతోష్, యువజన నాయకుల అనపర్తి యువరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## పెద్దంపేట గ్రామంలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

హాజీపూర్, ప్రభాతవార్త



శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో హనుమాన్ శోభాయాత్రను హనుమాన్ మాలధారణ భక్తులు శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం పెద్దంపేట ఎంపీటీసీ జాడీ వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీభక్తంజనేయ స్వామి ఆలయం వద్ద శోభాయాత్ర ప్రారంభమై గ్రామంలోని వాడవాడకు శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. దారి పొడువునా హనుమాన్ మాలధారణ భక్తులు జైశ్రీరాం నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శోభాయాత్రలో మహిళలు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. శోభాయాత్రకు వచ్చే భక్తులకు దారి పొడువునా గ్రామస్థులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తులు జైశ్రీరాం నినాదాలతో గ్రామం మొత్తం మార్మోగింది. హనుమాన్ శోభాయాత్రలో భారీగా భక్తులు పాల్గొన్నారు. సుమారు 500 మందితో సాయంత్రం 5గంటలకు ప్రారంభమై శోభాయాత్ర రాత్రి 11 గంటలకు కొనసాగింది.

## డిహెచ్‌పిఎస్ రాష్ట్ర సమితి సభ్యుడికి సన్మానం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం నక్క వెంకటస్వామికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటిలో నిర్వహించి డిహెచ్‌పిఎస్ ప్రథమ మహాసభలలో పట్టణానికి చెందిన సిపిఐ పార్టీ వెంకటస్వామిని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర సమితిగా ఎన్నుకోవడం జరిగిన సందర్భంగా సిపిఐ పార్టీ పట్టణ సమితి ఆధ్వర్యంలో నక్క వెంకటస్వామిని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు ఎండీ అక్బర్ అలీ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత హక్కుల కోసం దళితుల పట్ల పాలక వర్గాలు అనుసరిస్తున్న విధానాలను దళిత హక్కుల కోసం పోరాటం చేయడానికి దళిత హక్కుల పోరాట సమితిని ఏర్పాటు చేసి నిరంతరం దళిత హక్కుల కోసం దళితుల అభ్యున్నతి కోసం దళితుల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నదని అన్నారు. పాలక ప్రభుత్వాలు ముఖ్యంగా కేంద్రంలో బిజేపి ప్రభుత్వము వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరుగుతున్నాయి అన్నారు. పాలక ప్రభుత్వాలు దళితులను ఓట్ బ్యాంక్‌గా చూస్తున్నారు. తప్ప దళితులకు ప్రత్యేకంగా చేసినది ఏమీలేదు అని వివరించారు. అదేవిధంగా బడ్జెట్‌లో దళితులకు వారి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని దళిత బందు పారదర్శకంగా అందరికి ఇవ్వాలని ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కాదండి సాంబయ్య, సిపిఐ నాయకులు ఎగుడా మొండి, దుర్గం దేవదాస్, ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన మత సామరస్యం

**-హనుమాన్ దీక్షా స్వాములకు పోలీసుల ఆధ్వర్యంలో బిక్ష**

**- ప్రత్యేక పూజలు చేసిన కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్**

**- అమితానందాన్ని పొందిన భక్తులు**

కౌటాల,ప్రభాతవార్త:





భిన్నత్వంలో ఏకత్వం మన దేశ విశిష్టత, కులమతాలకు అతీతంగా మనుషులు కలిసి ఉండడం సమాజ లక్షణం, నిత్యం బిజీగా ఉండే పోలీసులు తమ విధులను కొద్దిసేపు పక్కన పెట్టారు. అందులోనూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం అయి ఉండి కూడా కౌటాల సీఐ సాదిక్‌పాషా,ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి హనుమాన్ మాలధారణ స్వాములకు తమ తరపున భిక్ష(భోజనం) ఏర్పాటు చేసి మత సామరస్యం చాటుకున్నారు. ఆదివారం కౌటాల మండలం గుడ్లబోరి గ్రామం భక్త అంజనేయస్వామి ఆలయంలో చోటుచేసుకుంది. ముప్పై మంది హనుమాన్ మాలధారణ స్వాములకు కౌటాల సీఐ సాదిక్ పాషా ఆధ్వర్యంలో బిక్ష అందించడం విశేషం. కుల ,మతాలను పక్కన బెట్టి స్వయంగా ఎస్ఐ ప్రవీణ్‌తో కలిసి సీఐ సాదిక్‌పాషా ఆలయంలో పూజ చేసి మాలధారణ భక్తులతో మాట్లాడి మాలా విశిష్టత, నియమాలు, ఆచారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గడిలోనే స్వాములతో కలిసి బీక్ష చేశారు. పోలీసుల ఆధ్వర్యంలో భిక్ష అందించడం ఒక విశేషం అయితే ముస్లీంగా ఉండి సీఐ సాదిక్‌పాషా స్వాములకు భోజనం అందించడం పట్ల స్వాములు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఏకలవ్య స్కూల్‌ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:



కాగజ్‌నగర్ మండలంలోని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొమురం వందన ఆధ్వర్యంలో రెండవ రోజు ప్రవస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యాక్షురాలు తుమ్మల పద్మజ లక్ష్మి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ని సందర్శించి విద్యార్థులతో వసతులు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టినట్లు గుర్తు చేశారు. కస్తూర్బా బాలికల ఆశ్రమాన్ని సందర్శించారు. అనంతరం సర్దార్ బస్తీలోని బూట్ నంబర్‌లో స్వశక్తి కరుణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పారెపల్లి రాణి, సీనియర్ నాయకులు డాక్టర్ కొత్తపల్లి అనిత, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యాక్షురాలు జాడి కిరణ్ బేబీ, కాగజ్‌నగర్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు చిప్ప మౌనిక, శైలజ, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

దహెగాం,ప్రభాతవార్త:



దహెగాం గ్రామ పంచాయతీలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని నిజాం పాలకుల,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషిచేసిన త్యాగశీలి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరామరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కంబగోని సంతోష్‌గౌడ్, సర్పంచ్‌లు, మండల నాయకులు సంతోష్‌గౌడ్, భీమన్న, నరేందర్,నగేష్‌గౌడ్, గౌడ కులస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త:

ద టైమ్స్ ప్రో వారి ఆధ్వర్యంలో ఐసిఐసిఐ బ్యాంకులలో పని చేయడానికి ఆసక్తి కలిగిన డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థుల కొరకు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 4న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి. లక్ష్మీనర్సింహం తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంకులలో రిలేషన్ షిప్ మేనేజర్ ఉద్యోగాల కొరకు ఈ ఎంపిక ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని కావున డిగ్రీలో 50శాతం మార్కులు కలిగి 26 సంవత్సరాల లోపు వారు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో ఉదయం 10.30 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. మిగితా వివరాల కొరకు 7893922966 సెల్ నెంబర్లు సంప్రదించాలని కోరారు.

## కొమురం భీం జిల్లా చెస్ నూతన అసోసియేషన్ ఏర్పాటు

ఆసిఫాబాద్ ,ప్రభాతవార్త:



కుమ్రం భీం జిల్లాలోని గోలేటిలో జిల్లా నూతన చెస్ కమిటిని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి చైర్మన్ ఈగ కనకయ్య ప్రకటించారు. జిల్లా చీఫ్ ప్యాట్రన్‌గా కోట సుధాకర్, ఉపాధ్యాక్షులు భోగే ఉపేందర్, ఈ.వామన్, కే.భాస్కర్, బి.గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా సమిల్ల సంపత్‌కుమార్, ఆరగనైజింగ్ సెక్రటరిగా ఐ.సమ్మయ్య, జాయింట్ సెక్రటరిగా ఐ.సమ్మయ్య, జాయింట్ సెక్రటరిగా కె.నరేష్, కోషాధికారిగా కుమ్మరి మల్లేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఎల్.హరిలాల్, ఎండి తాజోద్దీన్,విజయపురం తిరుపతి, పి.తిరుపతిలను ఎన్నుకున్నారు.

## జిల్లా చెస్ (చదరంగం) క్రీడాకారుల ఎంపిక

ఆసిఫాబాద్,ప్రభాతవార్త:



కుమ్రం భీం జిల్లా చెస్ (చదరంగం) అసోసియేషన్ ఆధ్వర్యంలో రెబ్బెన మండలంలోని సింగరేణి పాఠశాలలో జిల్లా స్థాయి అండర్-17 పోటీలను నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు కోట సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిక చేయబడిన క్రీడాకారులు ప్రజ్ఞ,శివకుమార్, చరణ్‌సాయి,తేజ,సాయి,రుత్వికేశ్,దీక్షత, ప్రజ్వల, చదరంగంలో ఉత్తమ ప్రతిభక కనబరిచారిన తెలిపారు. ఈనెల 8,9వ తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఈ క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## కొండగట్టుకు హనుమాన్ భక్తుల పాదయాత్ర

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:



కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి హనుమాన్ మాలాధారణ స్వాములు పాదయాత్రగా ఆదివారం బయల్దేరి వెళ్లారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం నందు వెలిసిన శ్రీ మహాపుణ్యక్షేత్రం కొండగట్టు వరకు పాదయాత్రగా బయల్దేరి స్వామి అంజన్నకు మొక్కులు చెల్లించుకుంటామని హనుమాన్ భక్తులు తెలిపారు. ఇలా ప్రతీ ఏటా అంజన్న హనుమాన్ స్వాములు పాదయాత్రగా బయల్దేరి వెళ్తుంటామని ఇందులో భాగంగా ఈ సంవత్సరం సుమారు 20 మంది అంజన్న భక్తులు పాదయాత్రగా బయల్దేరి వెళ్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 5వ తేదీన కొండగట్టుకు చేరుకుని 6వ తేదీ హనుమాన్ జయంతి రోజున మాల విరమణ చేస్తామని తెలిపారు. తన్నీరు సత్యనారాయణ, గోవిందుల రాజు,చిన్నన్న, పోశన్న,పవన్,హరీష్, మహేష్,మంగేష్, సంపత్,రాజు, తదితరులు బయల్దేరి వెళ్లిన వారిలో ఉన్నారు.

## వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

ఆసిఫాబాద్ ,ప్రభాతవార్త:



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి భక్తులు, ఆలయ కమిటి ఆధ్వర్యంలో దేవాలయాల్లో భజనలు చేస్తూ స్వామివారి ఊరేగింపును నిర్వహించారు. ఈ శోభయాత్రలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కొబ్బరికాయ కొట్టి శోభయాత్రను ప్రారంభించారు. అనంతరం శోభయాత్రలో హనుమాన్ నామస్మరణం చేస్తూ సంప్రదాయ నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, హనుమాన్ స్వాములు, భక్తులు,బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 313వ వర్ధంతి

కౌటాల ,ప్రభాతవార్త:



మండలంలోని కౌటాల గ్రామ పంచాయతీలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్ మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషిచేసిన త్యాగశీలి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, సర్పంచ్ మౌనీష్, ఉప సర్పంచ్ తిరుపతి,గౌడ్, కులస్థులు ఉన్నారు.

# మా భవనం...మాకు ఇప్పించండి...

- స్త్రీ శక్తి భవనంలోనే తహసీల్దార్ కార్యాలయం
- చెట్ల కిందనే సమావేశాలు
- భవనం ఖాళీ చేయాలని వినతులు
- పట్టించుకోని అధికారులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:





అభివృద్ధి కోసమే మహిళా సమైక్య మండలి ముఖ్య ఉద్దేశం. కానీ అభివృద్ధి చేయడానికి ఆ కార్యాచరణలు రూపొందించడానికి సరైన భవనం లేదు. ఉన్న భవనాన్ని తహసీల్దార్ కార్యాలయానికి ఉపయోగిస్తున్నారు. అయితే చెట్ల కిందనే సమావేశాలు నిర్వహిస్తున్న దుస్థితి తలమడుగు మండల మహిళ సంఘాల సభ్యులకు దాపురించింది. తలమడుగు మండల కేంద్రంలో గల స్త్రీ శక్తి భవనాన్ని గత కొన్ని సంవత్సరాల కిందట ప్రభుత్వం మహిళల కోసం మహిళల అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఉద్దేశంతో స్త్రీ శక్తి వసుంధర సమైక్య మండలి భవనాన్ని నిర్మించారు కట్టుకున్న భవనంలో మహిళా మండలి వారు మహిళా సంఘాల వారు వారి వారి అభివృద్ధి కోసం సమావేశాలు నిర్వహించుకునే వారు. ఈ విశాలమైన హాల్లో సంతోషంగా సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు దీంతో మహిళా సంఘాల సభ్యులు సంతోషం వ్యక్తం చేశాయి కానీ ఆ సంతోషం మూన్నాళ్ల ముచ్చటగా మారింది.దాదాపుగా గత మూడు సంవత్సరాల కింద తలమడుగు మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. అప్పుడున్న తహసీల్దార్ కేవలం ఒక నెల రోజులు స్త్రీ శక్తి భవనంలో ఉన్న హాల్‌ను తహసీల్దార్ కార్యాలయంగా వాడుకుంటామని వసుంధర సమైక్య మండలి, మహిళా సంఘాలకు స్త్రీ శక్తి భవనం అధికారులకు చెప్పారు. దీంతో వారు ఒప్పుకొని సర్లే ఒకే నెల కదా ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఆ భవనాన్ని ఖాళీ చేయడం చేయడం లేదు. దాదాపుగా మూడు సంవత్సరాల అవుతున్న ఖాళీ చేయడం లేదని మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా స్థానిక తహసీల్దార్‌కి మూడు సార్లు గదులు ఖాళీ చేయాలని రిమైనింగ్ లెటర్ ఇవ్వడం జరిగిందని, డీఆర్‌డీఓ పీడీకి రెండుసార్లు, జిల్లా కలెక్టర్‌కి ఒక్కసారి మహిళా సంఘాల తరపున నుంచి వినతి పత్రాలు ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ఖాళీ చేయకుండా మహిళల అభివృద్ధి కోసం కట్టుకున్న భవనం నుంచి వెళ్లిపోకపోవడంతో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మండల సమైక్య మీటింగ్‌లు ఇరికిరుకు గదిలో, ఇతర ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీలో కొన్ని సార్లు చెట్ల కింద కూడా సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాలు ఉన్నాయి. మా భవనాన్ని వాడుకుంటూ మాకు ఇవ్వకపోవడం ఇది చాలా బాధాకరమని మహిలా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మా భవనాన్ని మాకు ఇప్పించేలా చూడాలని కోరుతున్నారు. అలాగే జిల్లాలో దివ్యాంగుల పునరావాస కేంద్రం ఒకే ఒక్కటి ఉంది. అది తలమడుగులోనే ఉంది. కానీ భవనాలు లేక దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు. తలమడుగు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఒక గది తీసుకున్న అది ఆట వస్తువుల కోసమే. పిల్లలకు చదువు చెప్పడానికి కోసం వాళ్లను మానసికన్నా పొందడానికి వాళ్లకు స్వేచ్ఛగా ఉండడానికి సరిపడా గదులు లేవు. ఆట వస్తువులు ఎక్కడికి అక్కడ చెదలు పట్టి పనికిరాకుండా మారుతున్నాయి. జిల్లాలోని ఒకే ఒక్కటి జిల్లాలో దివ్యాంగుల పునరావాస కేంద్రం కోసం ఇప్పుడు ఉంటున్న తహసీల్దార్ కార్యాలయం చాలా మంచిగా ఉపయోపగడేదని, వాళ్ల కోసమే హాల్‌లను చాలా పెద్దదిగా కట్టారని కానీ వాళ్లకే ఉపయోగపకుండా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పడైనా మహిళలను పట్టించుకోని వారికి న్యాయం చేస్తారో చెయ్యరో వేచి చూడాల్సిందే.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :



చింతలమానేపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామగోని నీలాగౌడ్ మాట్లాడుతూ చారికపు వ్యవస్థ నీడలో జమీందార్ల జగిర్దర్ల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య ఎంపీడీఓ మహేందర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భీంకరి నారాయణ సహకార సంఘం ఉపాధ్యాక్షుడు టోంబ్రే మారుతి గౌడ సంఘం మండల గౌరవ అధ్యక్షులు అరిగెల రామాగౌడ్ ఎంపీటిసి సభ్యుడు జాడి సుశీల తిరుపతి ఆడిపల్లి గ్రామ సప్రంచ్ అతికం సంతోస్‌గౌడ్, ఆరెకుల సంక్షష్త్రు సంఘం మండల అధ్యక్షులు టోంబ్రే శ్రీనివాస్ రామగోని తిరుపతిగౌడ్, మహేష్‌గౌడ్, నాయకులు రషీద్,రాజగౌడ్ ప్రదీప్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఆపీష్ అలీ, వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల వ్యాన్ పట్టివేత

సిర్పూర్ (టి),ప్రభాతవార్త :

సిర్పూర్ (టి) మండలంలోని పెద్దబండ బస్టాండ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న పశువుల వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్రలోని చంద్రాపూర్‌కు చెందిన ఇరత వ్యక్తులు కౌటాల పశువుల సంత నుండి 23 ఎద్దులను కొని వాటిని ఐచర్ వ్యాన్‌లో అనుమతులు లేకుండా తరలిస్తున్నట్లు తెలిపారు. ఇద్దరుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రిన్సిపల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ కర్ల వెంకటేశం శనివారం రోజున గుండెపోటుతో మృతిచెందారు. ఆదివారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రిన్సిపల్ వెంకటేషం నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆయా ఉపాధ్యాయ సంఘం నాయకులు, ప్రముఖులు ఉన్నారు.

## ఇష్టపడి చదివి విజయం సాధించాలి

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి:



ప్రతి సబ్జెక్టు మీద శ్రద్ధ వహిస్తూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని , వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని రెబ్బెన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చరణ్‌దాస్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి అవ్వకుండా ఆత్మధైర్యంతో పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహ్మద్ అనీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## వీర హనుమాన్ శోభాయాత్ర రూట్ మ్యాప్ విడుదల

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :




ఈనెల 6వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా ప్రతీ సంవత్సరం లాగానే పట్టణంలో వీర మనుహాన్ శోభయాత్ర ఉంటుందని భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ శివగౌడ్ తెలిపారు. ఈ హనుమాన్ శోభయాత్ర పట్టణంలోని బాలభారతి స్కూల్ వద్దగల హనుమాన్ మందిరం వద్ద నుండి ప్రారంభమై రాజీవ్‌గాంధీ చౌరస్తా నుండి మార్కెట్‌లో గల ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా నుండి తిరిగి రాజీవ్‌గాంధీ చౌరస్తా నుండి పోచమ్మ గుడి నుండి లారీ శివాజీ చౌక్ నుండి ముగింపు హనుమాన్ మందిరం వద్ద ఉంటుందని ఇట్టి రూట్ మ్యాప్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ శివగౌడ్ మాట్లాడుతూ ఈ శోభయాత్రలో హిందూ సోదరులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

కెరమెరి ,ప్రభాతవార్త :



సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మోడీ బాలికల ఆశ్రమం పాఠశాల నుండి 175, కెరమెరి జిల్లా పరిషత్ పాఠశాల నుండి 165 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు చీఫ్ సూపరిటెండెంట్ ఆడే ప్రకాష్ తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

బెజ్జూర్ ,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పద్దతి వేడుకలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించి నివాళులు అర్పించారు. దళిత,బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్వాయి పాపన్నగౌడ్ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్‌రెడ్డి, సర్పంచ్ కొంట్రంగి శారదా-భీమన్న, ఉప సర్పంచ్ అడ్డురి రాజేశ్వర్, నాయకులు దేవాజి, తెంలగాణ జావీద్, తంగేడపెల్లి మహేష్, నరేందర్ గౌడ్, సురేష్‌గౌడ్, వెంకటేష్, జాహీద్ హుస్సేన్, సుధాకర్‌గౌడ్, కోటేష్, సురేష్, అరుణ్, భీమన్న, శ్రీకాంత్,సిరాజ్, ఊశన్న పాల్గొన్నారు.

# తెలంగాణకు శ్రీరామరక్ష బీఆర్ఎస్సే

**-తెలంగాణ పథకాలు ఏ రాష్ట్రంలోనైనా ఉన్నాయా**
**- ప్రతీ ఒక్కరూ ఆలోచించాలి చర్చించాలి**
**-ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ నేతల అభిప్రాయం**

జైనూర్ ,ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కుమ్రం భీం జిల్లా ఇంచార్జి నారదాసు లక్ష్మణ్ అన్నారు. ఆదివారం జైనూర్ మండల కేంద్రంలోని దుబ్బగూడ చౌరస్తా సమీపంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు పార్టీ శ్రేణులు, నాయకులు మండల కేంద్రంలో మోటర్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌తో పాటు ఆసిఫాబాద్ జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, పార్టీ ప్రముఖులు, నాయకులు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోని లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పై బురద చల్లేందుకు కాంగ్రెస్, బీజేపిలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. బీజేపి పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమలు చేస్తున్నారా అని అన్నారు. ప్రధానమంత్రి దేశ సందపను దోచుకుంటూ నిరుపేదలకు ఇవ్వకుండా అదాని అంబానీలకు ఇస్తున్నారని వారు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామ గ్రామానా ప్రచారం చేసి ప్రజలు ఆలోచించేలా చర్చించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఏజెన్సీలోని గిరిజనేతరులకు రైతుబంధు, రైతుభీమా ప్రభుత్వ పథకాలు వర్తించేలా ముఖ్యమన్త్రరి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లామని ఏజెన్సీలు గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలిచ్చేందుకు ముఖ్యమంత్రి తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్‌లాల, సీనియర్ నాయకులు లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టసుఖాలను జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, పార్టీ అధ్యక్షులు పట్టించుకొని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ , ఎమ్మెల్యే పార్టీ అధ్యక్షులు స్పందించి కార్యకర్తలకు అండగా ఉంటామని, తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**-బీఆర్ఎస్‌లో పలువురు చేరిక**

జైనూర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు సమక్షంలో జైనూర్ ఎంపిటిసి రుక్యబి, మాజీ బీజేపి పార్టీ మండల అధ్యక్షుడు మెస్రం దౌలత్‌రావు, బీసి సంఘం యువ అధ్యక్షులు ముండే సతీష్ పలువురు చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మాజీ ఎంపి గొండ నగేష్, టీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్,ఎంపిపి తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపిపిలు లక్ష్మణ్ యాదవ్, ఆత్రం ప్రకాష్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆత్రం భగవంతరావు, నేతకాని మహార్ రాష్ట్ర ప్రతినిధి జాడి రవీందర్, సహాకార చైర్మన్లు కొడప హన్ను పటేల్, కేంద్రే శివాజీ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మడావి భీంరావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఆత్రం భగవంత్‌రావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కల నెరవేరింది

ఆదిలాబాద్, ప్రభాతవార్త :









మా గుట్టపై ఉన్న ఆదివాసి గ్రామం దశాబ్దాల కల ఈరోజు నెరవేరిందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతం గుట్టపై ఉన్న రత్నాపూర్ అభివృద్ధికి ఆమడ దూరంలో శతాబ్దాల నుంచి ఆదివాసి గిరిజనులు కష్టాలు పడుతూనే ఉన్నామని, ఈరోజు మా ఎన్నో రోజుల కల నెరవేరిందని మా గ్రామానికి రూ. 4 కోట్లతో బీటీ రోడ్డుకు భూమిపూజ చేశారని స్థానిక సర్పంచ్ పెందూర్ రాంబాయి సంతోషం వ్యక్తంచేశారు. స్థానిక గ్రామస్థులు ఎమ్మెల్యేని ఘనంగా డోలు చప్పుళ్ల మధ్య గిరిజన సాంప్రదాయబద్ధంగా గిరిజన నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ ఈ మారుమూల గిరిజన ప్రాంతాన్ని నేనఉ గతంలో ఉపాధ్యాయుడు ఉన్నప్పుడు కూడా చూశానని, అప్పటి నఉంచి ఈ గ్రామస్థులు నిరంతరం నీళ్ల కోసం, రోడ్డుకోసం ఇప్పటి వరకు కష్టాలు పడుతూనే ఉన్నారని, వాళ్ల కష్టాలు చూసి తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఇలాంటి గ్రామాల సమస్యలు పూర్తిచేసి ఆ గ్రామాలను అభివృద్ధి పరిచామని అన్నారు. ఈరోజు గ్రామంలో కూడా నీళ్లు లేని రోజు నుంచి ఈరోజు ప్రతీరోజు మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయని, వర్షాకాలం ఎండాకాలం ఏ కాలమైన రోడ్లు సరిగా లేక నానా అవస్థలు పడుతున్న గిరిజనులను చూసి ఈరోజు బీటీ రోడ్డు కూడా సాంక్షన్ అయినందుకు నేను భూమిపూజ చేయడం నాక్కూడా ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నన్నాళ్లు గిరిజన ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడుస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. ఎంతో మంది ఎమ్మెల్యేలు, ఎంపిలు వచ్చి పోయారే తప్పా ఏ పార్టీ కూడా ఏ ఎమ్మెల్యే కూడా ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయలేదని, మన తెలంగాణ రాష్ట్రం వచ్చాకే మన ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంబాయి , కన్వీనర్ వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, సొసైటి చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, ఏడిసిసిబి డైరెక్టర్ పెందూర్ వనమాల, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సునీత రెడ్డి, ప్రకాష్ గంగాధర్, రాజేశ్వర్, వెంకటరెడ్డి, గడుగు పోచ్చన్న, గజానంద్, సంతోష్,పల్లవి, రాజశేఖర్, మాధవ్, మల్లేష్, రమేష్, తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం ఆరాధనాలు

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త



దండేపల్లి పాస్టరేటు గ్రామంలో రెవ.ఎస్ వరప్రసాద్ రాదు(ప్రెస్బిటర్ ఇంచార్జ్ గురువుల వారి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మట్టల ఆదివారపు ఆరాధన అలనాడు యుధుల రాజుగా అభిషేకించి ఖర్జూర మట్టలతో గాడిద పిల్ల మీద యెరుసలేము దేవాలయంలోకి ఏసుక్రిస్తు ప్రవేశిస్తు, ఈనాడు దావీదుతనయా హోసన్నా..యుధుల రాజ ఏసన్నా అంటూ ప్రధాన విధులగుండా ఈత వనములతో చిన్నలు , పెద్దలు ప్రభు పేరట వచ్చువాడు స్తుతింపబడునుగాక జయము, జయము అంటూ కేకలు వేస్తూ ఘనంగా చేపట్టిన ఊరేగింపు చేయడం జరిగింది.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-లక్షెట్టిపేట మండల విద్యాధికారి కె. రవీందర్**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రవైటు పాఠశాలల నుండి 2022-23 విద్యా సంవత్సరానికి గాను సోమవారం రోజున ప్రారంభమై పదవ తరగతి వార్షిక పరీక్షలకు మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో 693 మంది విద్యార్థులు రేపటి నుండి జరుగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వస్తువుల ఏర్పాటు చేశామని పరీక్షలు సజావుగా జరిగేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని మండల విద్యాధికారి కె.రవీందర్ తెలియజేశారు. విద్యార్థులందరూ పరీక్ష కేంద్రానికి అరగంట ముందుగా చేరుకోవాలని హాల్‌టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలియజేశారు.

## లక్కారం నుంచి కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లిన అంజన్నస్వాములు

ఉట్నూర్, ప్రభాతవార్త :



లక్కారం నుంచి కొండగట్టు వరకు పాదయాత్రగా బయలుదేరిన లక్కారంకు చెందిన అంజనేయ భక్తులు సురక్షితంగా వెళ్లి రావాలని ఆంజనేయుడు కృఫాకటాక్షం వల్ల ఆనందగా పూజలు ముగించుకుని తిరిగి రావాలని కోరుతూ పాదయాత్రనఉ ఆదిలాబాద్ జడ్పి చైర్మెన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు. స్వాముల పాదయాత్రను కూడా ఆయన ప్రారంభించారు. పాదయాత్రగా వెళ్తున్న ఆంజనేయ భక్తులకు వైట్ యూత్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, వైట్ యూత్ అధ్యక్షులు సాజిద్ సిద్దికి, గొల్లపల్లి శ్రీనివాస్, ఇస్మాయిల్, దవుల రమేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే సిఎం కేసీఆర్ లక్ష్యం

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

గ్రామల అభివృద్దే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ముందుకెళ్తున్నారని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, మండలజెడ్పిటిసి బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో రూ.70లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో డివిజన్‌కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు.

# వెల్లివిరిసిన మత సామరస్యం

**... హనుమాన్ దీక్షా స్వాములకు పోలీసుల ఆధ్వర్యంలో బిక్ష**
**... ప్రత్యేక పూజలు చేసిన కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్**
**.. అమితానందాన్ని పొందిన భక్తులు**



కౌటాల,ప్రభాతవార్త:

భిన్నత్వంలో ఏకత్వం మన దేశ విశిష్టత, కులమతాలకు అతీతంగా మనుషులు కలిసి ఉండడం సమాజ లక్షణం, నిత్యం బిజీగా ఉండే పోలీసులు తమ విధులను కొద్దిసేపు పక్కన పెట్టారు. అందులోనూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం అయి ఉండి కూడా కౌటాల సీఐ సాదిక్‌పాషా,ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి హనుమాన్ మాలధారణ స్వాములకు తతమ తరపున భీక్ష(భోజనం) ఏర్పాటు చేసి మత సామరస్యం చాటుకున్నారు. ఆదివారం కౌటాల మండలం గుడ్లబోరి గ్రామం భక్త అంజనేయస్వామి ఆలయంలో చోటుచేసుకుంది. ముప్పై మంది హనుమాన్ మాలధారణ స్వాములకు కౌటాల సీఐ సాదిక్ పాషా ఆధ్వర్యంలో బిక్ష అందించడం విశేషం. కుల ,మతాలను పక్కన బెట్టి స్వయంగా ఎస్ఐ ప్రవీణ్‌తో కలిసి సీఐ సాదిక్‌పాషా ఆలయంలో పూజ చేసి మాలధారణ భక్తులతో మాట్లాడి మాలా విశిష్టత, నియమాలు, ఆచారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గడిలోనే స్వాములతో కలిసి బీక్ష చేశారు. పోలీసుల ఆధ్వర్యంలో భిక్ష అందించడం ఒక విశేషం అయితే ముస్లింగా ఉండి సీఐ సాదిక్‌పాషా స్వాములకు భోజనం అందించడం పట్ల స్వాములు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# డబుల్ ట్రబుల్

బోథ్, ప్రభాతవార్త:

**-అబాసు పాలవుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం**
**- ఇండ్లు ఇచ్చేందుకు డబ్బుల వసూళ్లు దందా**
**-మోసపోతున్న లబ్దిదారులు**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం బోథ్ మండల కేంద్రంలో అబాసు పాల్పవుతుంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట బీఆర్ఎస్ పార్టీ చోట మోట నాయకులు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండల కేంద్రంలో పలువురు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు మంజూరు చేసింది.దీనిని చోట, బడా నాయకులు ఆసరాగా చేసుకొని వసూళ్ల దందాకు తెరలేపారు. లబ్దిదారులైన నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కావాలంటే రూ.లక్ష నుంచి రూ. రెండు లక్షలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. డబ్బులు ఇవ్వవని వారి ఇండ్ల నిర్మాణ పనులు ముట్టబోమని మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని అంటున్నారని పలువురు లబ్దిదారులు వాపోతున్నారు. ఇదే విషయం గత కొన్ని రోజుల కిందట బోథ్‌లోని సాయినగర్ కాలనీకి చెందిన కొందరు లబ్దిదారులు డబుల్ బెడ్‌రూమ్ విషయంలో చర్చలు జరిగాయి. బోథ్ సాయి నగర్‌లో మొత్తం 42 ఇల్లు మంజూ రయ్యాయి. అయితే లబ్దిదారుడైన మిర్యల సాయిన్న (45) డబుబ్ బెడ్ రూమ్ ఇల్లు ప్రారంభి ంచాట్లేదని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డా సంఘటలు ఉన్నాయి.ఇటీవల బోథ్ ప్రభుత్వ ఆస్పత్రి భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో కూడా దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ పథకాలపై మహిళలు గందరగోళం సృష్టించారు. చిన్నచిన్న వాటికి స్పందించే మండల ప్రజలు ఇంత పెద్ద స్కామ్‌లు జరుగు తున్న ఏం పట్టనట్లు ఎందుకు వ్యవహరి స్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.తెలంగాణ ఉద్యమంలో కొందరూ కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకులను పార్టీలో కనిపించకుండా పోవడానికి వివిధ పార్టీల నుంచి వైదోలిగి వచ్చిన నిన్న మొన్నటి వాళ్లను హక్కున చేర్చుకోవడం ఎమిటో అని పలువురు నాయకులు పెదవి విరుస్తున్నారు. వారిని నమ్మి పదవులు అప్పగిస్తే పార్టీ పరువు తీస్తున్న రాజకీయ నేతలకు పట్టింపు లేదని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను పక్కదోవ పాటిస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోతే రానున్న ఎన్నికల్లో బోథ్ నియోజన వర్గంలో బీఆర్ఎస్ పార్టీకి కష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు మేధావులు అంటున్నారు. మండల కేంద్రంలో 33 గ్రామ పంచాయతీలు కాగా 22 గ్రామ పంచాయతీల సర్పంచులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్నారు. ఈ సర్పంచుల కనుసైగల్లో గ్రామ పంచాయతీలు నడుస్తున్నట్లు వినికిడి. ఇకనైనా పార్టీ పరువు తీస్తూ బీఆర్ఎస్ పథకాలకు తూట్లు పొడుస్తూ సొంత లాభం కోసం పార్టీలో చేరిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ పథకాల్లో స్కామ్‌లు చేసి కొట్టేసిన డబ్బులను లబ్దిదారులకు అందేలా చూడాలని, లేని పక్షంలో ముఖ్యమంత్రి దృషికి తీసుకెళ్లడానికి యువకులు రడీగా ఉన్నామంటున్నారు. ఇక ముందు ప్రభుత్వం ఏ పథకం తీసుకొచ్చిన జిల్లా అధికారులకు అప్పగించాలని, అయితేనే అర్హులైన లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని కొందరు మేధావుల ఆలోచన వ్యక్తం చేస్తున్నారు.

# ఆనందోత్సాహాలతో వీరహనుమాన్ విజయయాత్ర

**- జెండా ఊపీ ర్యాలీ ప్రారంభించిన మంత్రి అల్లోల**
**- శోభాయాత్ర బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని దేవరకోట దేవస్థానం నుంచి భజరంగ్‌దళ్, విహెచ్‌పి ఆద్వర్యంలో వీర హనుమాన్ విజయయాత్రను ఆదివారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ



శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక పూజల అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంబి ంచారు. ఈ వీరహనుమాన్ విజయయాత్రలో జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన హనుమాన్ మాలధారణ స్వాములు, హిందూ వాహిని నాయకులు, వీహెచ్‌పి నాయకులు,



యువకులు, బీజేపీ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డోల్ తాశ బృంధ సభ్యులను నిర్మల్‌కు రప్పించి వారు చేసిన డప్పు చప్పులు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ వైద్యులు ఆర్థోపెడిక్ డాక్టర్ ప్రమోద్ చంద్రారెడ్డి, కాలగిరి రఘునదన్‌రెడ్డి, అలాగే కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, మల్లికార్జున్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ శోభాయాత్ర ర్యాలీ దేవరకోట దేవస్థానం నుంచి ప్రారం భమై బాలాజీవాడ, ద్యాగవాడ, నగరేశ్వ రవాడ, రూరల్ పోలీస్‌స్టేషన్, కొత్తబస్టాండ్, డాక్టర్స్ లైన్, బుధవార్‌పేట్, గాంధీచౌక్‌ల మీదుగా తిరిగి దేవరకోట దేవస్థానం వరకు ర్యాలీ కొనసాగింది. దారిపొడవున యువకులు జై హనుమాన్, జైజై హనుమాన్, జై శ్రీరామ్, జైజై రామ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డిజె చప్పుల్లకు నృత్యాలు చేశారు. పలువురు మహిళలు ఆంజనేయస్వామి విగ్రహ మూర్తికి మంగళహారతులు పట్టారు. కొందరు బంగ్లాలపై నుంచి పూలు చల్లుతూ జై హనుమాన్ అంటూ నినాదాలు కూడా చేశారు. అలాగే మార్గమధ్యలో ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందడానికి అయ్యప్ప సేవాసమితి సభ్యులు, సోమవార్‌ఫేట్ గణపతి ఉత్సవ కమిటి సభ్యులు భక్తులకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

**- బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ :**

నిర్మల్ పట్టణంలోని పలు వీధులగుండా సాగిన వీర హనుమాన్ విజయయాత్రలో జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ బందోబస్తును పర్యవేక్షించారు. ఎస్పీతో పాటు నిర్మల్ డిఎస్పీ జీవన్‌రెడ్డి, సీఐలు శ్రీనివాస్, రాంనర్సింహారెడ్డి, పలువురు ఎస్సైలు, మహిళా ఎస్సైలు, కానిస్టేబుళ్ల బందోబస్తు చేపట్టారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ట్రాఫిక్ ఎస్సై దేవెందర్, ట్రాఫిక్ పోలీసులకు వాహనాలను నిలుపుదల చేస్తూ శోభయాత్రకు అంతరాయం ఏర్పడకుండా చూసుకున్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 313వ వర్ధంతి

కౌటాల ,ప్రభాతవార్త:



మండలంలోని కౌటాల గ్రామ పంచాయతీలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్ మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషిచేసిన త్యాగశీలి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, సర్పంచ్ మౌనీష్, ఉప సర్పంచ్ తిరుపతి,గౌడ్, కులస్థులు ఉన్నారు.

## గౌడ కులస్థుల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



గౌడ కువస్థుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్దంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, జిల్లా పరిషత్ చైర్మన్ కోవలోక్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రంతో కలిసి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కులస్థుల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరుతో పోస్టల్ కవర్ విడుదల చేసిందని, తెలంగాణ ప్రభుత్వం పాపన్న గౌడ్ వర్దంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి కె.సత్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి అరిగెల నాగేశ్వరావు, ఎంపిపి మల్లికార్జున్,గౌడ సంఘం ప్రతినిధులు, వసతిగృహ సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్లమాంబ విగ్రహావిష్కరణ

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాల యం ఎదురుగా కుమ్మర సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని ఆదివారం రోజు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ విగ్రహానికి మంత్రి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంరం మంత్రి మాట్లాడుతూ రామాయణాన్ని అనువదించి తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్, కుమ్మర సంఘం అధ్యక్షులు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.